అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



2

అంగన్‌వాడీలకు దసరా సెలవులు

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 172 శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# బీ అలెర్ట్

## తెలంగాణలో భారీ వర్షాలు..

### కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన
- విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన



2లో.

రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో

## కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..



- కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాజ్‌భవన్‌కు చేరిన దస్త్రం
- ఫైల్‌పై న్యాయనిపుణుల అభిప్రాయం కోరుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కేటీఆర్ ఆదేశాలతోనే రూ. 54.88 కోట్ల నష్టం జరిగిందన్న ఏసీబీ నివేదిక
- విజిలెన్స్ కమిషనర్ కూడా ప్రాసిక్యూషన్‌కు గ్రీన్ సిగ్నల్
- ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై చర్యలకు కేంద్ర అనుమతి కోసం లేఖ

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

## నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

## ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్, సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. మిగతాది 2లో...



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

## వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. మిగతాది 2లో...

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు



2లో.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

న్యూఢిలీ **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):**
దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానంమిగతాది 2లో...



# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం
- కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్
- ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు



2లో.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

సిఎస్ రామకృష్ణారావు వెల్లడి



2లో.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

## వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

## ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మిగతాది 2లో...



# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

**(మొదటి పేజీ తరువాయి)**

అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

**(మొదటి పేజీ తరువాయి)**

అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు.అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

**(మొదటి పేజీ తరువాయి)**

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు

హైదరాబాద్, **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

## సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

## సిఎస్ రామకృష్ణారావు వెల్లడి

హైదరాబాద్హైదరాబాద్, **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

**(మొదటి పేజీ తరువాయి)**

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ’ అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి’ అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో

## కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..

హైదరాబాద్, **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):**

రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన ఫార్ములా ఈ-రేసు కేసు వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సంబంధిత దస్త్రం రాజ్‌భవన్‌కు చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఫైల్‌ను అందుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, దీనిపై న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వారి సూచనల అనంతరం గవర్నర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

అంతకుముందు, ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏసీబీ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషనర్ కూడా ఇందుకు పచ్చజెండా ఊపారు. ఈ సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం ఇప్పుడు గవర్నర్ అనుమతి కోసం ఫైల్‌ను ముందుకు పంపింది.

**ఏసీబీ నివేదికలో కీలక ఆరోపణలు**

ఫార్ములా ఈ-రేసు ఒప్పందం నుంచి నిధుల చెల్లింపుల వరకు అనేక నిబంధనలను ఉల్లంఘించారని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రెండు విడతల్లో విదేశీ కరెన్సీ రూపంలో డబ్బు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లిందని పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ మంత్రిగా




ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ ప్రక్రియ మొత్తం జరిగిందని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తెలిపినట్లు సమాచారం. ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థ, ఏస్ నెక్ట్స్‌జెన్ సంస్థ ఎండీలను ఏసీబీ నిందితులుగా చేర్చింది. ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దీంతో, ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతినివ్వాలని కోరుతూ కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లేఖ రాయనున్నట్లు తెలిసింది. హెచ్ఎండీఏ నిధులను క్యాబినెట్ అనుమతి లేకుండా చెల్లించారంటూ పురపాలకశాఖ కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో గతేడాది ఏసీబీ ఈ కేసు నమోదు చేసిన విషయం విదితమే.

# బీ అలెర్ట్

హైదరాబాద్, **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** : తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు-, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ-÷-న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చిరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి వర్షాలపై స్పందించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## రైతుల సౌలభ్యం కోసమే అదనపు కొనుగోలు కేంద్రాలు



**రాయపర్తి/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** మండలంలో ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా ఉండేందుకు అదనపు కొలుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైక్య కార్యాలయంలో విఓఏ లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 26 ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని,అదనంగా 23 గొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.5 వేల క్వింటాలు ధాన్యం కొనుగోలు చేసిన సెంటర్ కు అదనంగా మరొక సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రైతుల సౌలభ్యం కోసం అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సీసీ లుయాదగిరి,స్వామి,సమ్మయ్య,సుధాకర్,పావని,విఓఏ లు కరుణ శ్రీ,నవల,హస్సిన,పుష్ప తదితరులు పాల్గొన్నారు.ద

## ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు



**తల్లాడ/సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు డాక్టర్ కే ప్రత్యూష ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగినాయి

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రకృతి పూల పండగ ఇది అందరికీ శుభప్రదమైన సంబరాలన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని వైద్యాధికారి కోరుకొన్నారు.తల్లాడ మండల ప్రజలందరూ ఎటువంటి వ్యాధులు లేకుండా ఆయురారోగ్యాలతోని సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వైద్యాధికారి ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మౌనిక డాక్టర్ నీలిమ డాక్టర్నీష్మ డాక్టర్ శ్రీకాంత్ గోపి సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య భద్రమ్మ ఝాన్సీ లక్ష్మి సిబ్బంది రామలక్ష్మి కృష్ణ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో
## శ్రీ గాయత్రి దేవి అవతారంలో దుర్గాదేవి





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 25 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా నాలుగవ రోజు గురు వారం శ్రీ గాయత్రీ దేవి అవతరంలో దుర్గాదేవి దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం,నిత్యహోమం,నిత్య పూర్ణాహుతి, కుంకుమా ర్చన తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై గాయత్రి దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదా లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడి కంటి వరుణాచార్యులు,దేవలయ ధర్మకర్తల మండలి సభ్యుడు పండుగ బుచ్చయ్య, భవానిమాల దీక్ష తీసు కున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పర్శ రాజు, పండుగ రవి,పండుగ సత్తయ్య ,పండుగ గణేష్, కుంట రమేష్, శ్రీపతి రాజు, మారపాక నాగరా జు, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గ మాత



**రాయపర్తి/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని బూరాహన్ పల్లి గ్రామంలో గురువారం కాత్యాయని దేవి అవతారంలో దుర్గ మాత భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు సూదులు నిఖిల్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో దుర్గమాత కొలువు తీరగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దుర్గామాత దీవెనలు పొందారు.శుక్రవారం కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు నిఖిల్ తెలిపారు.

## శరన్నవరాత్రుల్లో శ్రీ మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు



**గణపురం/సెప్టెంబర్25 (జర్నలిస్ట్ వార్త):**గణపురం మండల కేంద్రంలో నవదుర్గ కమిటీ వారిచే నిర్వహించుచున్న శరన్నవరాత్రుల్లో నాలుగవ రోజు గురువారం దుర్గా అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ వారు సభ్యులు మాట్లాడుతూ ఈ శరన్నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిది అవతారాల్లో దర్శనం ఇవ్వనున్నారని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిద్ధార్థ్. శ్రీకాంత్ అభిలాష్. సౌశిల్ .ప్రణయ్. సుజిత్ అర్జున్ రామ్. రచ్చున్. చాణిక్య తదితర భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు దసరా సెలవులు

### తొలిసారి 8 రోజుల పాటు మంజూరు

హైదరాబాద్, **సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు ఎనిమిది రోజుల పాటు– దసరా సెలవులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీల చరిత్రలో తొలిసారిగా దసరా సెలవులు ఇవ్వడం ఇదే ప్రథమం. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు చేయాలని ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి.అన్నపూర్ణ, ఇతర ప్రతినిధుల బృందం మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి ఇటీ–వల విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క సెలవులు మంజూరు చేయించారు. ఈ మేరకు 27 నుంచి అక్టోబర్ 4 వరకు దసరా సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టేక్ హోమ్ రేషన్ విధానంలో లబ్ధిదారులకు యధావిధిగా పోషకాహారాన్ని అందజేయాలని సూచించారు.

## వేంసూరులో ఘనంగా పండిట్ దీన్ దయాళ్
## ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**వేంసుర్/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగాభాజపా జాతీయ నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశాల మేరకు, గురువారం వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెవాడ గ్రామంలోని దొడ్డపనేని కృష్ణయ్య ఇంటి వద్ద దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని మోడీ పిలుపు మేరకు మాకి నామ్ పే ఏక్ పేడ్ మాతృమూర్తి పేరుతో ఒక మొక్కకార్యక్రమంలో భాగంగా గ్రామంలో రోడ్ల పక్కన, పాఠశాల ప్రాంగణంలో దానిమ్మ, నేరేడు తదితర మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, దొడ్డపనేని కృష్ణయ్య, కిసాన్ మోర్చా, జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, యువ మోర్చా కార్యదర్శి పాల సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉబ్బల కృష్ణ, అప్పారావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు మాదిరాజు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పుల మధుసూదన్ రెడ్డి, మాఊరు రఘునాథరెడ్డి, తుమ్మూరు చంద్రమోహన్ రెడ్డి, తక్కెళ్ళపాటి భాస్కరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హనుమాయమ్మకు నివాళులర్పించిన
## తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు నాయకులు



**తల్లాడ/సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ సరికొండ పాండురాజు సతీమణి హనుమాయమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మ తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలూరి కోటారెడ్డి, జక్కంపూడి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ

సామినేని రామ అప్పారావు, పగడాల లచ్చిరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వడ్డే రామారావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటల వెంకటాచారి, తదితరులు ఉన్నారు.

## చిన్నారులని ఆశీర్వదించిన
### మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**తల్లాడ/ సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి సంధ్యారాణి దంపతుల కుమారుడు వెంకటరామిరెడ్డి పంచల వేడుక కుమార్తె ప్రత్యూష రెడ్డి పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం తల్లాడ పట్టణంలోని జిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి , కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట దయానంద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శ్రీను , కాపా మహేష్, మాజీ సర్పంచ్ ఓబులు సీత రామ రెడ్డి పొట్టేటివి జనార్దన్ రెడ్డి ,అడపా అనిల్, భూతం కృష్ణార్జున్ రావు, ప్రసాద్ ,రమేష్ ,గుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల తాహశీల్దార్ కార్యాలయం ఎదుట
## యూరియా కోసం రైతుల ఆందోళన



**బయ్యారం/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** మండలంలో కౌలు రైతులు, గిరిజనేతర రైతులు,గిరిజన రైతులు పట్టా పాస్ పుస్తకాలు లేనిది అధికారులు యూరియా అందించడం లేదని,పంట తరణం దాటిపోతున్న రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని మండల రైతులు తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ,రెవిన్యూ అధికారులు యూరియా పంపిణీపై ఒకరిపై ఒకరు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నామ బాబురావు,అడిదల వీరభద్రం,మేడి సాగర్, వెంకట్రాంపురం,బయ్యారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు

### భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

**వర్ధన్నపేట/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** ప్రధానమంత్రి మోడీ ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదనిభారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం అయన మాట్లాడుతూప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాని గద్దె దింపడం ఖాయం గుర్తు చేశారు.ప్రధానమంత్రి మోడీ ని భారతీయ జనతా పార్టీ నీ విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. దేశ అభివృద్ధి,పేద ప్రజల అభివృద్ధి మోడీ తోనే సాధ్యమవుతుందని ఆలోచించి ప్రజలు రెండు మార్లు అధికారమిచ్చారని తెలిపారు. ప్రజలకు భారమైన జీఎస్టీ పన్నును నాలుగు స్లాబులుగా ఉన్నదాన్ని తగ్గి రెండు స్లాబుల కిందికి తీసుకువచ్చి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టే విధంగా ఆటోమొబైల్ పరిశ్రమలు ఫార్మా కంపెనీల లాభాలను తగ్గించి జిఎస్టిని తగ్గించడం ద్వారా




పేదలకు న్యాయం జరుగుతుందని ఆలోచించి జిఎస్టి తగ్గిస్తే దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం చాలా హాస్యస్పదంగా ఉందన్నారు. లేనిపోని మాటలు చెప్పి దొంగ హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేక జనాల్లోకి పోయే ముఖం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి ని విమర్శించడం తగదని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. మహిళలకు ప్రతి నెల 2500 ఇస్తామన్న హామీ ఇప్పటివరకు దరిదాపుల్లో కనపడడం లేదని గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు హామీని నెరవేర్చిన దిశగా వెళ్లలేదని ఆసరా పింఛన్లు డబల్ చేసి ఇస్తామని మోసం చేసి ఓట్లు ఎంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు మూసుకుపోయాయా అని ప్రశ్నించారు. వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ మళ్ళీ మాయమాటలు చెబుతూ ప్రజల్ని మోసం చేయాలని చూస్తుందని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పేరోజులు తొందరలోనే ఉన్నాయని తెలిపారు.

# బతుకమ్మ దసరా ఉత్సవాలకు నిధులు విడుదల చెయ్యాలి

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట/సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** బతుకమ్మ దసరా ఉత్సవాలకు నిధులు విడుదల చెయ్యాలని నర్సంపేటమాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లకు నిధులు లేక కార్యదర్శులు,అధికారులు మానసిక క్షోభకు గురి అవుతున్నారని పంచాయతీ బతుకమ్మ ఉత్సవాల ఏర్పాటుకు గ్రామపంచాయతీలకు సరిపడ నిధులు కేటాయించని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు చందాల ద్వారా గ్రామ పెద్దల ద్వారా నిధులు సేకరించి బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే దుస్థితి నేడు తెలంగాణలో కనబడుతుందని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వలన గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్పులు తెచ్చి గ్రామాలలో పరిశుద్ధ పనులు చేస్తున్నారు,డీజిల్ కు డబ్బులు లేక ట్రాక్టర్లను నడపడం లేదని బ్లీచింగ్ పౌడర్ ,ఫాగింగ్ వీధిలైట్ల మరమ్మత్తులను పట్టించుకునే వారే లేరు గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయలేమని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఆదనంగా పండగ కోసం సరిపడా నిధులు కేటాయించలేదని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రపంచానికి బతుకమ్మ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా నిర్వహించినారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక గ్రామపంచాయతీలలో పాలక మండలి లేక బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు సరిగా జరగడం లేదు గ్రామాలలో పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోవడంతో పారిశుధ్యం లోపించి గ్రామాలు కలతప్పిదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మాజీ ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసిలు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పార్టీ నాయకత్వం గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేయాలని తమ ఆర్థిక స్తోమతను బట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆడపడుచుల ఆశీర్వాదం పొందాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గిరిజనులకు దుప్పట్లు పంపిణీ...





**సత్తుపల్లి/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** అటవీ శాఖ ఆధ్వర్యంలో డీసీసీ బి వారి సహకారంతో పూర్తిగా అటవీ ప్రాంతంలో ఉన్న చంద్రాయపాలెం గిరిజన కుటుంబాలకు గురువారం దుప్పట్లు, అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజానికి తోడ్పాటు అందించేందుకు ఇలాంటి కమ్యూనిటీ కేర్ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడం, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ, డీసిసిబి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**సత్తుపల్లి/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** జనసంఘ వ్యవస్థాపకులు, భారతీయ జనతాపార్టీ మూల సిద్ధాంతమైన ఏకాత్మ మానవతా సిద్ధాంతం, అంత్యోదయ సిద్ధాంత రూపకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, భాజపా జాతీయ నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశాల మేరకు, సత్తుపల్లి రూరల్ మండలం అధ్యక్షులు సాలి శివకృష్ణ జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, సుదర్శన మిశ్రా ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ భాజపా కార్యాలయంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని మోడీ పిలుపు మేరకు మాకి నామ్ పే ఏక్ పేడ్



మాతృమూర్తి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా కొత్తూరు గ్రామంలో మెట్ట ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా పక్వాడ కన్వీనర్ వసంతరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి పడిగల మదుసుదన్,ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మి



నారాయణ, బిజెవైఎం కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పమ్మి నరసింహారావు, నరసింహమూర్తి, మెరుగు శేషగిరి రావు,మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 73వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన బయ్యా నవీన్



**బయ్యారం/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** జాతీయస్థాయి 73వ సీనియర్ జాతీయ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు బయ్య నవీన్ ఎన్నికైనట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ పోటీలు తమిళనాడు రాష్ట్రంలో ఈనెల 25 నుంచి 29 వరకు జరగనున్నట్లు వారు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,గొల్లగూడెం గ్రామానికి చెందిన బయ్య నవీన్ చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి ఎక్కువ కనబరిచేవారు.బయ్యారం మండలం నుండి బాల్ బ్యాట్మెంటన్ జాతీయస్థాయి పోటీలలో ఎంపిక కావడం పట్ల బయ్యారం సీనియర్ క్రీడాకారులు పట్టాభి రామయ్య, వెంకటేశ్వర్లు, మధుసూదన్ ,ఇతర సీనియర్ క్రీడాకారులు అభినందించారు. ఇంకా మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు అందించాలని కొనియాడారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు వేజెళ్ల సురేష్,బొంతు శ్రీనివాస్ నవీన్ ని అభినదించారు.

# మిస్టు కళాశాలలో బతుకమ్మ వేడుకలు...







**సత్తుపల్లి/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే, తెలంగాణ సాంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ వేడుకలను ఉమెన్ వెల్ఫేర్ కమిటీ అండ్ మిస్ట్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు . ఈ వేడుకలలో విద్యను అభ్యసిస్తున్న డిప్లమా, బిటెక్, ఎంటెక్, ఎంబీఏ అగ్రికల్చర్ డిప్లొమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ విభాగాల నుండి విద్యార్థినిలలో 54 టీంలు( 270 విద్యార్థినీలు) సాంప్రదాయ వస్త్రాలంకరణ తో చక్కగా ముస్తాబై ఔషధ గుణం ఉన్న పువ్వులైన తంగేడు, గునుగు, చామంతి బంతి, సంపెంగ, ముల్ల, సీత జడలు, రుద్రాక్ష, పోక బంతి, మల్లెమందారం, మరువం, పారిజాతం, కమలం, తామర, గన్నేరు, గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చులు అయినటువంటి వివిధ రంగుల పూలతో త్రికోణకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మలను కళాశాల ఆవరణలో ఉంచి భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని ఆటపాటలతో పూజించడం జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా సాంస్కృతిక గీతాలను ఆలపిస్తూ నృత్యాలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఆత్మకంగా పేర్చిన బతుకమ్మల టీములను బ్రాంచీల వారీగా ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆఫ్ లిస్ట్ సభ్యులు సందర్శించి అత్యంత కళాత్మకంగా పేర్చిన బతుకమ్మలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో భాద్ర మాసం అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు అన్నారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసే ఒక ముఖ్యమైన పండుగని ఈ పండగ ప్రకృతి, భూమి, మనుషుల మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది అన్నారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థుల చదువుతోపాటు సాంప్రదాయాలను కూడా తెలుసుకోవడం సమాజ నిర్మాణానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యతో పాటు సాంప్రదాయాల పరిరక్షణ కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుంది బతుకమ్మ వంటి పండుగలు ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు. తర్వాత విజేతలైన టీం లకు బహుమతులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, బెస్ట్ ఉమెన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ టి పద్మజ్యోతి కమిటీ సభ్యులు శ్రీదేవి, నిరోషా, సుజాత, పావని బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ రామచంద్రరావు, విభాగాల అధిపతులు, అధ్యాపకులు బోధ నేతల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్బంగా ఘన నివాళులు

## -బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు.



**బయ్యారం/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి సందర్భంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి రోజున అంత్యోదయ దివస్‌ను పాటించడం జరుగుతుందని ఈ సందర్భంగా అయన అన్నారు.భారతదేశంలో సెప్టెంబర్ 25న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని,ఆయన జీవితం, వారసత్వాన్ని గుర్తుచేసుకునేందుకు అంత్యోదయ దివస్‌ను జరుపు కుంటున్నారని వారు అన్నారు.సమాజంలోని చివరి వ్యక్తిని ఉద్ధరించడం,ఎవరూ వెనుకబడని సమగ్ర భారతదేశాన్ని సృష్టించడంపై దృష్టి సారించడం అనే దార్శనికత,లక్ష్యాన్ని అంత్యోదయ దివస్ ప్రాముఖ్యత నిస్తుందని అన్నారు.

# ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయలలో ఘనంగా సద్దుల బతుకమ్మ





**బయ్యారం/ సెప్టెంబర్ 25( జర్నలిస్టు వార్త):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం దసరా ఉత్సవాల సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెవిన్యూ,పంచాయతీ రాజ్ యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.మహిళా సిబ్బంది తాము రూపొందించిన బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆట,పాటలతో సందడి చేశారు.అనంతరం మహిళలతో కలిసి ఇంచార్జ్ ఎంపిడిఓ దైవదినం,తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు.పూలనే పూజించి దేవతలుగా కొలుస్తున్న ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ,మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి వెంకట్రావుకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ ...

**సత్తుపల్లి/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన ఆరేపల్లి సర్వేశ్వరరావు, వెంకట్రావమ్మ దంపతులకు జన్మించిన ఆరేపల్లి వెంకట్రావుకు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా వర్సిటీ పరీక్షల విభాగం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరేట్ అవార్డును ప్రకటించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ జి సురేష్ బాబు, ఓయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ ల పర్యవేక్షణలో కంట్రోల్ అండ్ ఎనాలసిస్ ఆఫ్ ఐలాండెడ్ మైక్రో గ్రిడ్ సిస్టం టు అన్ బ్యాలెన్సడ్ అండ్ నాన్ లీనియర్ లోడ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్డీ డాక్టరేట్ ను ప్రకటించినట్లు తెలిపారు. ఇదే అంశంపై పలు అంతర్జాతీయ, జాతీయ ఇంజనీరింగ్ జర్నలలో పలు



వ్యాసాలు ప్రచురితం అయినట్లు తెలిపారు. కిష్టాపురం గ్రామానికి చెందిన వెంకట్రావు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి అత్యుత్తమ ప్రతిభతో ఎస్ ఎస్ సీ, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. బీటెక్ గంగారాం లోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో, ఎంటెక్ హైదరాబాద్ లోని గోకరాజు రంగరాజు కళాశాలలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ లో సైబర్ సెక్యూరిటీ విషయం నిపుణుడిగా సాఫ్ట్వేర్


CONFIDENTIAL SECTION
EXAMINATION BRANCH
NO. 1039/Ph.D/Exams/2025

OSMANIA UNIVERSITY
HYDERABAD-500 007,T.S.
Dated: 20 Sep, 2025

PRESS NOTE

The following candidates who had presented the Thesis on the subject mentioned against each for the degree of Ph.D are declared qualified for the award of Degree of Doctor of Philosophy (Ph.D.) of Osmania University, Hyderabad.

Ph.D.

ఉద్యోగం చేస్తున్నారు. గ్రామీణ స్థాయి నుండి ఎంతో కష్టపడి చదువుకొని పీహెచ్డ్ డిగ్రీ సాధించిన వెంకట్రావు ను ఇంజనీరింగ్ కళాశాల హెచ్ ఓ డి, బి ఓ ఎస్ లు , కిష్టాపురం గ్రామవాసులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

# పలు అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

**కల్లూరు/సెప్టెంబర్25(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే 75 లక్షలతో నిర్మించిన షాదీఖాన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల తాపత్రయం,





కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, టీచర్స్, ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జూనియర్ కళాశాల విద్యార్థి జీవితంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇంటర్ లో బాగా చదివితే మంచి ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తి నైపుణ్య కళాశాలలో సీటు లభిస్తుందని , దీని వల్ల విద్యార్థికి మంచి కెరియర్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.
ప్రస్తుత సమయం చాలా కీలకమైందని దీనిని విద్యార్థులు బాగా ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని అన్నారు. హాస్టల్ భవనం ప్రతిపాదనలు, డిజిటల్ తరగతులకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసే దిశగా జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని అన్నారు.

**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ**

అన్న అంటే నేను ఉన్నా అంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనం, ఫర్నిచర్ మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మనం ఎలా ఎక్కడ పుడుతున్నామో మన చేతిలో ఉండదని, మన భవిష్యత్తు మాత్రం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఈరోజు స్టేజ్ పై ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి నేడు ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలని, పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తామని, లెక్చరర్ల మాట వింటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ**

సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను చూసి కష్టపడితే బాగుపడతామని ఆలోచన ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని, కష్టపడి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం కల్లూరు లో 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు,యూవజన కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు,మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, లక్కీనేని కృష్ణ,కేవిఆర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ తోనే హుజూరాబాద్ అభివృద్ధి సాధ్యం..

- **పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి.**
- **నిధులు మంజూరు చేపించిన ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపి,పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.**
- **హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్లు కేటాయింపు.**
- **హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా,జమ్మికుంట గాంధీ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**



**హుజూరాబాద్/సెప్టెంబర్25: (జర్నలిస్ట్ వార్త)**
హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని, అందులో భాగంగా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో,జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీలను తీర్చిదిద్దుతున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ విధానమని,ఉప ఎన్నిక తర్వాత నిధులు మంజూరు కానీ హుజూరాబాద్ కు ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమని,3ఏళ్లు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని,అంతలా నిధులు తీసుకొచ్చే విషయం ఉంటే ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ ద్వారాఎన్నికల సమయంలో నియోజకవర్గానికి తీసుకొస్తా అన్న వెయ్యి కోట్లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్, జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్ళు, బ్లాక్ కాంగ్రెస్,యూత్,యువజన



కాంగ్రెస్,మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు,బీసీ,ఎస్సీ సెల్,సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శాకంబరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం




**వర్ధన్నపేట/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండలం కేంద్రంలోని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా గురువారం అమ్మవారు శాకంబరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చినది. ఈ కార్యక్రమం ల్లో రాజు, నిఖిల్, రంజన్ కుమార్, సతీష్ కుమార్, బ్రహ్మం, సంతోష్, కృష్ణంరాజు, ప్రేమ్, రజినీకార్, శ్రవణ్,కృష్ణ, కిషోర్, శరత్, అఖిల్, శ్యామ్
అర్చకులు గోపాల్ చారి, శ్రావణ్, ప్రశాంత్ శరత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎసిబికి చిక్కిన మోమిన్ పేట వ్యవసాయాధికారి

**వికారాబాద్/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):**
మోమిన్ పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి భూపతి జయశంకర్, ఫర్టిలైజర్ షాప్ అనుమతుల కోసం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక ఫర్టిలైజర్ షాప్ లైసెన్స్ కోసం జయశంకర్ లంచం డిమాండ్ చేశారు. మొదటగా రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేయగా, చివరికి రూ. 75 వేలకు అంగీకరించారు. లైసెన్స్ అనుమతులు ఇచ్చిన తర్వాత, మొదటి విడతగా రూ. 50 వేలు లంచం తీసుకుంటు-న్న సమయంలో ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకున్నారు. వికారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఈ వివరాలను వెల్లడించారు.



అవినీతికి వ్యతిరేకంగా ఏసీబీ అధికారులు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో జయశంకర్‌ను అరెస్టు చేసి తదుపరి చర్యల కోసం తరలించారు. ప్రభుత్వ శాఖలలో లంచం తీసుకోవడం నేరం అని, అటు-వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

# ఆగివున్న లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

**నిజామాబాద్,7సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):**
నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44 వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. లారీని ఢీకొట్టిన తర్వాత డివైడర్ పైకి ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. ఈ సకనమాదం పది మంది గాయడడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు యూ-టర్న్ తీసుకుంటుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మోడీ సర్కార్ లో సామ్రాజవాదులే లాభ పడ్డారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి





**వర్ధన్నపేట/సెప్టెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):**

మోడీ సర్కార్ అవాలంబిస్తున్న విధానాలతో సామ్రాజవాదులు, సంపన్నవర్గలు లాభ పడ్డారని, పేద ప్రజలు కాదనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి అన్నారు. గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం జివిస్టీ పన్నుల విధానంలో సంస్కరణల పేరుతో తీసుకు వచ్చిన మార్పులు పేద మధ్యతరగతి వర్గానికి ఉపయోగ పడదని ఇది ముమాటికీ
మోడీ ప్రభుత్వ మోసకారితనమేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి, గుర్తు చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నేడు జీఎస్టీ పన్నుల విధానంలో తీసుకొచ్చిన మార్పు గురించి మోడీ ప్రభుత్వం సంకలు కొట్టుకుంటున్న ది. గత 7 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ విధానం వల్ల దేశంలోని పెట్టుబడి దారులు , సామ్రాజవాదులే లాభ పడ్డారు ,వారికి దేశా ప్రజల లక్షల కోట్ల రూపాయలు సొమ్మును,పన్నుల రూపేణా దారా దత్తం చేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు సామాన్య ప్రజలు కొనుగోలు చేసే నిత్యావసర సరుకుల ధరలు తగ్గలేదు .మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ పన్నుల విధానం తన ఆధీనంలో ఉంచుకొని రాష్ట్రాలను బిచ్చగాళ్లుగా మార్చిందని,రాష్ట్రా ప్రభుత్వాలు పన్నుల వసూళ్లలో తమకు ఉండే అధికారాలు కోల్పోఇందని తెలిపారు.

**ఏక కేంద్ర విధానాలను అమలుచేస్తుంది.**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య.**
.మోడీ ప్రభుత్వం ఏక కేంద్ర విధానాలను అమలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్పూర్తి నీ దెబ్బ తీస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ద్వార్యంలో కానీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్నాడని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోషాల వెంకన్నగౌడ్, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్, మండల సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిధుముళ్ళ భాస్కర్ లు పాల్గొన్నారు.